పంటలపై ఏనుగుల దాడి

ఏనుగులు విరిచి ధ్వంసం చేసిన కొబ్బరి చెట్లు

ప్రజాశక్తి- వికోట: మండల పరిధిలోని బోయచిన్నాగనపల్లె పంచాయతీ నాయకనేరిలో ఏనుగుల దాడిలో కొబ్బరి చెట్లు, ఇతర పంటలు ధ్వంసమయ్యాయి. నాయకనేరి గ్రామం రైతు గోవిందరాజులుకు చెందిన వ్యవసాయ పొలంలోకి ఆదివారం రాత్రి చొరబడిన జంట ఏనుగులు కొబ్బరి చెట్లను ధ్వంసం చేశాయి. ఆదివారం రాత్రి అటవీ ప్రాంతం నుంచి పంట పొలాల్లోకి చొరబడ్డ జంట ఏనుగులు పొలాల గట్లపై నాటిన సుమారు 20కొబ్బరి చెట్లను పూర్తిగా విరిచివేశాయి. పశు గ్రాసాన్ని తిని తొక్కి నష్టపోయామని, ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించాలని బాధిత రైతులు కోరుతున్నారు. గత ఏడాదిగా అటవీ సరిహద్దుల్లో ఏనుగులు దాడులు లేకపోవడంతో ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో తిరిగి ఏనుగుల దాడులు మొదలవడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన గురిఅవుతున్నారు.

శోభాయమానంగా శ్రీవారి ఆలయ ముస్తాబు

భారీ భద్రత ఏర్పాట్లను చేసిన టిటిడి
మూడు రోజుల పాటు 1,72,000 మందికి దర్శనాలు
30, 31, జనవరి 1 తేదీల్లో సర్వదర్శనాలు రద్దు

ప్రజాశక్తి- తిరుమల: శ్రీవారి భక్తులు ఏడాదిగా ఎదురుచూస్తున్న ఆ శుభగడియలు రానేవచ్చాయి. తిరుమలలో ఈ అర్ధరాత్రి నుంచి వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభమవుతాయి. రాత్రి ఒంటిగంటన్నరకు ప్రొటోకాల్ వీఐపీలతో వైకుంఠ ద్వార దర్శనాలు మొదలవుతాయి. ఈ అర్ధరాత్రి నుంచి జనవరి 8 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతాయి. మొదటి మూడు రోజులు ఈ-డిప్ టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు. ఈనెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాలు టిటిడి కల్పించనుంది. 7 లక్షల 70 వేలమంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించనుంది. మొత్తం 10రోజుల్లో 164 గంటల పాటు సామాన్య భక్తులకు శ్రీవారి సర్వదర్శనం లభిస్తుంది. మొదటి 3 రోజులు ఈ-డిప్ టోకెన్లు ఉన్న భక్తులకు మాత్రమే సర్వదర్శనం, టోకెన్లు లేని భక్తులకు జనవరి 2 నుంచి 8 వరకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 ద్వారా సర్వదర్శనం లభిస్తుంది. డిసెంబర్ 30, 31, జనవరి 1న రూ.300ల టికెట్ల దర్శనాలతో పాటు శ్రీవాణి దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలను టిటిడి రద్దు చేసింది. జనవరి 6, 7, 8 తేదీల్లో స్థానికులకు లోకల్ కోటా కింద స్వామివారి దర్శనం కల్పిస్తారు. ప్రత్యేక అప్లికేషన్ ద్వారా రోజుకు 5వేల దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు. వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులకు మాత్రమే వీఐపీ బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఆయా తేదీల్లో తిరుమలలో వీఐపీ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని టిటిడి తెలిపింది. ఇక తమకు కేటాయించిన సమయంలోనే భక్తులు దర్శనానికి వస్తే ఇబ్బందులు తలెత్తవు అని టిటిడి అధికారులు సూచిస్తున్నారు.

తిరుమల శ్రీవారి ఆలయం ముస్తాబైంది. మంగళవారం వేకువజామున 1.30 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. ప్రొటోకాల్ వీఐపీలతో దర్శనాలు ప్రారంభం అవుతాయి. ఈసారి టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ సిబ్బంది 1800 మంది, 2000 మంది పోలీసులతో అసాధారణ భద్రతా ఏర్పాట్లు చేశారు. శ్రీవారి ఆలయంలో యాత్రికులను వైకుంఠ ద్వార దర్శనాలకు ఆహ్వానం పలుకుతూనే టిటిడి ఆంక్షలు విధిస్తోంది. జిల్లా సరిహద్దుల్లో వాహనాల తనిఖీకి చెక్ పోస్టులు కూడా సిద్ధం చేయడం, అలిపిరి వద్ద టోకెన్లు లేని వారిని వెనక్కి పంపించే విధంగా కూడా చర్యలు ముమ్మరం చేసింది. ఇదిలావుంటే, శ్రీవారి ఆలయంలోకి ప్రవేశించడానికి యాత్రికులకు రూట్ మ్యాప్ కూడా ప్రకటించారు. తిరుమలలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు చెప్పారు. టోకెన్లు ఉన్న యాత్రికులు ప్రశాంతంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకునేలా టీటీడీతో సమన్వయం చేసుకుని పోలీసులు విధులు నిర్వహిస్తారని ఎస్పీ తెలిపారు. తిరుమలలో డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి ఎనిమిదో తేదీ వరకు అంటే పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం కల్పించడానికి సన్నాహాలు పూర్తి చేశారు.

తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనానికి ఈ సంవత్సరం జనవరిలో తిరుపతిలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసింది. గత ఏడాది జనవరి 9వ తేదీ జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించడం, 40 మంది గాయపడిన విషాద ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ పరిస్థితిని నివారించడానికి టిటిడి పాలక మండలి ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటుకు స్వస్తి చెప్పి, ఆన్‌లైన్ పద్ధతిని అందుబాటులోకి తెచ్చింది. విషాద ఘటన నేపథ్యంలో 2018 వరకు ఉన్న మాదిరే వైకుంఠ ద్వారాలు తెరవడం రెండు రోజులకే పరిమితం చేయాలని భావించారు. దీనిపై యాత్రికుల నుంచి నిరసన, వ్యతిరేకత వస్తుందనే ఆలోచనతో తర్జనభర్జన పడ్డారు. అంతిమంగా యాత్రికుల మనోభావాలు కాపాడుతూనే, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేని విధంగా ప్రత్యేక కౌంటర్ల స్థానంలో సాంకేతిక ఆధారంగా ఆన్ లైన్ టోకెన్లు జారీ చేశారు.

వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పరిశీలించిన టీటీడీ చైర్మన్

తిరుమల శ్రీవారి ఆలయంలో 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా టీటీడీ చేసిన ఏర్పాట్లను సోమవారం సాయంత్రం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్దకు చేరుకున్న చైర్మన్ భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు, సదుపాయాలపై పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శిలాతోరణం, కృష్ణతేజ విశ్రాంతి గృహాల వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌డి టోకెన్ల తనిఖీ కేంద్రంలో తనిఖీ ప్రక్రియను పరిశీలించి భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో భక్తుల కోసం అన్ని ఏర్పాటు సిద్ధం చేయడం జరిగిందన్నారు. భక్తులందరికీ సౌకర్యవంతంగా దర్శనం కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పోలీసులు, విజిలెన్స్, టీటీడీ యంత్రాంగం సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని పర్యవేక్షిస్తూ వైకుంఠ ద్వార దర్శనాలను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఈవో వెంట టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, నరేష్, సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిటిడి ఛైర్మన్, ఎస్పీ

రైతు ఉత్పత్తిదారుల సంస్థలు బలోపేతం చేయాలి

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం ప్రవేశపెడుతున్న పథకాలను రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు మెరుగైన, నాణ్యమైన వస్తువులను ఉత్పత్తి చేయడానికి వారిని ప్రోత్సహించాలన్నారు. ఇందుకోసం మెరుగైన సాంకేతికత, మార్కెటింగ్ సౌకర్యం వంటి కోసం సన్న చిన్న కారు రైతులు ఎఫ్‌పిఓలో భాగస్వామ్యం కావడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. జిల్లాలో 31 ఎఫ్‌పిఓ గ్రూప్స్ ఉన్నాయని ఈ గ్రూపుల ద్వారా రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని 31 రైతు ఉత్పత్తి సంస్థలు ఉన్నాయని అందరి కోరిక మేరకు లైసెన్స్ ఉన్న ఎఫ్‌పిఓలకు ప్రయోగాత్మకంగా కనీసం ఒక మెట్రిక్ టన్ ఎరువులను మండల వ్యవసాయ అధికారి, రైతు సేవ కేంద్రం ద్వారా అందించి ఎఫ్‌పిఓలోని రైతులకు అందరికి అందేలా చూస్తామన్నారు. ప్రతి ఎఫ్‌పిఓ డిజిటల్ మార్కెటింగ్, లోకల్ మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకునేలా మార్కెటింగ్ నిపుణులచే శిక్షణ అందించి వారి ఆర్థిక అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

'విజయం'లో ఐఐటి, జేఈఈ నీట్ కోచింగ్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఐఐటి, మెడికల్ కళాశాలలలో ప్రవేశానికి నిర్వహించే ఐఐటి, జేఈఈ, నీట్ పరీక్షలకి కోచింగ్ ఇవ్వడంలో భారతదేశంలో పేరెన్నికగన్న విద్యాసంస్థ ఢిల్లీకి చెందిన ఫిజిక్స్ వాలా వారితో చిత్తూరులోని విజయం విద్యాసంస్థల వారు సంయుక్తంగా తిరుపతిలో రాబోయే 2026 -27 విద్య సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఐఐటి, జేఈఈ నీట్ కోచింగ్ ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన విద్యార్థుల అవగాహనా సదస్సులో ఫిజిక్స్ వాలా, బెంగుళూరు విభాగం అధిపతి దేవాన్ష్, ఐఐటి, జెఈఈ విభాగాధిపతి సుమీత్ సింగ్ పాల్గొని విద్యార్థులకు జెఈఈ, నీట్ కోచింగ్ ప్రాధాన్యత, ప్రణాళిక, పరీక్షా విధానం, విద్యార్థుల సంసిద్ధత ప్రాముఖ్యతల గురించి వివరించారు. విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎం.తేజోమూర్తి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా చిత్తూరు పరిసర ప్రాంత విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమమైన విద్యను అందిస్తున్న తమ విద్య సంస్థలు రాబోయే విద్య సంవత్సరం నుండి ఫిజిక్స్ వాలా వారితో కలిసి తిరుపతిలో తమ శాఖను విస్తరించడంతో రాయలసీమ ప్రాంతం అంతటికి ఐఐటి, జేఈఈ నీట్ కోచింగ్ ఇవ్వడం ద్వారా ఈ ప్రాంతం నుండి ఎక్కువ మెడికల్, ఐఐటి సీట్లు సాధించడం తమ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో విజయం అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శైలజ మూర్తి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీబీని అశ్రద్ధ చేయొద్దు



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: 'టీబీ అలర్ట్ ఇండియా' స్వచ్ఛంధ సేవాసంస్థ ద్వారా జిల్లాలోని డాక్టర్లకు టీబి, సిఓపిడి, ఆస్తమా, సిరికోసిస్, ఇంటెన్స్ ఫైడ్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అపోలో డాక్టర్లు గౌరీనాథ్, డాక్టర్ నందీశ్వర్‌రెడ్డి, ఫెసిలిటేటర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా డిఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ 'టీబీ అలర్ట్ ఇండియా' స్వచ్ఛంధ సేవాసంస్థ ఇండస్ట్రియల్ ఏరియాలో పనిచేసే కూలీలు, స్లమ్ ఏరియావాసులకు దాదాపు 150 హెబిటేషన్లలో 5,500 మంది జనాభాకు పై వ్యాధులపై 104 క్యాంపులు జరిగే ప్రదేశాలలో ఉచితంగా స్పైరోమీటర్, ఎక్స్రే రే గల్ల పరీక్షల ద్వారా ఊపిరితిత్తుల వ్యాధులకు ఉచితంగా చికిత్స, రెఫరల్ చేసి ఫాలోఅప్ నిర్వహిస్తున్నారు. డాక్టర్లందరూ ప్రజలు ఉపయోగించుకునేటట్లు అవగాహన కల్పించాలన్నారు. అలాగే అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ చేశారు. డాక్టర్ వెంకట ప్రసాద్, డాక్టర్ హనుమంతరావు, అపోలో ప్రొఫెసర్లు ఊపిరితిత్తుల ద్వారా వచ్చే వ్యాధులపై పలు విషయాలకు డాక్టర్ల అడిగిన వాటికి సమాధానం తెలిపారు. కార్యక్రమంలో టీబీ అలెర్ట్ ఇండియా పిడి ఎలిషా బాబు, ఫీల్డ్ ఆఫీసర్ సోమశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

వినతులను బాధ్యతగా పరిష్కరించాలి : కలెక్టర్

పిజిఆర్ఎస్‌కు 325 వినతులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులను బాధ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ మోహన్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని అయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసేలోగా అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. క్షేత్రస్థాయి అధికారులతో నిత్యం మానిటర్ చేసుకుంటూ అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలను శ్రద్ధ పెట్టి పరిష్కరించేలా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గత ఐదు రోజులలో బి అండ్ ఎస్ఎల్ఏ వివిధ కార్యాలయాలలో 325 వినతులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని ఈనెల 31వ తేదీ లోపు పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో మొత్తం 85 ఫిర్యాదులు రాగా అందులో రెవెన్యూ, సర్వే శాఖ 55, పంచాయతీరాజ్ 2, పోలీస్ 5, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 4, ఏపీ ఎస్‌పిడిసిఎల్ 3, ఎండౌన్మెంట్ 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 2, అనిమల్ హస్బండ్రి 8, డిఆర్‌డిఏ 1, వాటర్ రిసోర్స్ 1, సివిల్ సప్లైస్ 2 అర్జీలు అందాయి.

ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

సమస్యలను అలసత్వం చేయకండి : ఎస్పీ

చిత్తూరు అర్బన్: ప్రజాఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పి తుషార్ డూడి ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పనిచేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు ఎస్‌పి, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, అడ్మిన్ ఇంచార్జ్ ఎస్ఆర్.రాజశేఖరరాజు, చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ టి.సాయినాథ్, డిటిసి డీఎస్పీ జె.రాంబాబుని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యమని ఎస్‌పి తెలిపారు. కార్యక్రమంలో చీటింగ్ 2, కుటుంబ తగాదాలు 8, వేధింపులు 6, భూ తగాదాలు 20, డబ్బు తగాదాలు 10, దొంగతనం 1, పోలీసు సేవలు 5, ఆస్తి తగాదాలు 3 ఫిర్యాదులు అందాయి.

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

క్షేత్రస్థాయిలో పరిశీలించండి : కమిషనర్

చిత్తూరు అర్బన్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందే వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి 10 వినతులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడిక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. గత వారం అందిన వినతుల పరిష్కారంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం 2, టిడ్కో గృహాలు 4, ఫించన్లు1, ప్రజారోగ్య విభాగం 3 చొప్పున మొత్తం 10 వినతులు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఏసీపీ నాగేంద్ర, అధికారులు పాల్గొన్నారు.

వినతులను స్వీకరిస్తున్న కమిషనర్ నరసింహ ప్రసాద్

ప్రజాసమస్యల పరిష్కారానికే పిజిఆర్ఎస్: కడా పీడీ

ప్రజల సమస్యలు వింటున్న కడా పీడీ వికాష్ మర్మత్

ప్రజాశక్తి- కుప్పం: ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇందులో వచ్చిన ప్రతి ఆర్జీ పరిశీలించి వాటికి పరిష్కారం మార్గం చూపాలని కడ పీడీ వికాస్ మర్మత్ తెలిపారు. కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పీజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి పీడీ వినతి పత్రాలు స్వీకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 14 మంది అర్జీలు సమర్పించగా వాటిని సంబంధిత శాఖ అధికారులకు అందజేశారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జులకు ఆర్థికపరమైన ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. జనవరిలో సీఎం చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తారని అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం అవ్వాలని పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని లేని పక్షంలో అవి ఎందుకు పరిష్కారం అవ్వడం లేదో అర్జీదారులకు తెలియజేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ఆర్థికపరమైన సమస్యలు ఉంటే పీడీ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చిట్టిబాబు డీఈ పురుషోత్తం, ఏవో ఫయాజ్ బాష, ఏపిఎం చంద్రశేఖర్, ఏపీవో హరి ప్రసాద్, రెస్కో ఎఈ ప్రభాకర్, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

ప్రజల శక్తి 'ప్రజాశక్తి'

కుప్పంలో ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- కుప్పం

'ప్రజాశక్తి' అంటే 'ప్రజల శక్తి అని ప్రజాశక్తి కేవలం వార్తా పత్రిక మాత్రమే కాదు, ప్రజల సమస్యలను, పోరాటాలను ఎత్తిచూపుతూ, వారి పక్షాన నిలిచే ఒక ఉద్యమ సాధనమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నం, పీకేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు. ప్రజాశక్తి 2026 నూతన క్యాలెండర్ ను కుప్పంలో టిడిపి శ్రేణులతో కలిసి ఎమ్మెల్సీ శ్రీకాంత్ ఆవిష్కరించారు. ప్రజాశక్తి దినపత్రిక ప్రజల పక్షాన నిలబడుతుందని, వారి సమస్యలను, హక్కులను, ప్రయోజనాలను ప్రధానంగా చూపిస్తుందన్నారు. స్వాతంత్ర సాధనకు పూర్వమే 1942లో తొలిసారిగా ప్రజాశక్తి వారపత్రికగా ప్రారంభమైంది. 1945లో ప్రజాశక్తి దినపత్రికగా మారి మరింతగా జనంలోకి వెళ్లిందని, ఇప్పుడున్న దినపత్రికలలో విజయవాడ నుంచి మొదటగా ప్రారంభమైన విశిష్టత ప్రజాశక్తిదేనన్నారు. ప్రజాశక్తిలో ప్రచురితమయ్యే ఎడిటోరియల్ కాలంకు ప్రత్యేక పాఠకులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కుప్పంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తూ ప్రజాశక్తి రిపోర్టర్ ఆనంద్‌కుమార్, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీఈడబ్ల్యూడిసి చైర్మన్ రాజశేఖర్, మార్కెట్ చైర్మన్ జీఎం.రాజు, కాణిపాకం ట్రస్ట్‌బోర్డ్ సభ్యురాలు వసంతమ్మ, కడా అడ్వజర్ కమిటీ సభ్యురాలు సుగుణమ్మ, కౌన్సిలర్ జిమ్ దాము పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ, ఆర్టీసీ వైస్ చైర్మన్

కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచింది కార్యకర్తలు: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- కుప్పం: వైసిపి అరాచక పాలనలో తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు అండగా నిలిచారని అలాంటివారిని పార్టీ ఎన్నటికీ మరిచిపోదని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలో 85 మంది టిడిపి ఉత్తమ కార్యకర్తలను పార్టీ ఎంపిక చేసింది. ఈ సందర్భంగా కుప్పం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీను అమలు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్ళేందుకు పార్టీ శ్రేణులు నిరంతర కృషి చేయాలి అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలకు పార్టీ క్యాడర్ సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని, గ్రామీణ స్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో 85 మంది కార్యకర్తలను ఉత్తమ కార్యకర్తలుగా గుర్తించి వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఏపీఈడబ్ల్యూడిసి ఛైర్మన్ రాజశేఖర్, పికేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జీఎం.రాజు, మాజీ ఏఎంసి ఛైర్మన్ సత్యేంద్ర శేఖర్, కాణిపాకం ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు వసంతమ్మ, మండల అధ్యక్షులు రాజగోపాల్, కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగల్, కడ అడ్వజర్ కమిటీ సభ్యురాలు సుగుణమ్మ, కౌన్సిలర్ జిమ్ దాము పాల్గొన్నారు.

మితిమీరిపోతున్న టిప్పర్లు

ప్రజాశక్తి- విజయపురం (నగరి): ఎన్నడూ లేని విధంగా నగరి పట్టణంలో టిప్పర్లు అధికసంఖ్యలో తిరుగుతున్నాయి. ఈ కారణంగా ట్రాఫిక్ సమస్య రావడంతో పాటు దుమ్ము, ధూళి, కంకర గాలికి ఎగసి వాహనదారులపై పడుతోందని మున్సిపల్ అధికారులు వీటిపై చర్యలు చేపట్టాలని మున్సిపల్ కౌన్సిల్ అధికారులకు విన్నవించుకుంది. సోమవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. తొలుత మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు బడ్జెట్ అంచనాలను సిబ్బంది కౌన్సిల్‌కు వివరించారు. 2025-26 రివైజ్డ్ బడ్జెట్ మేరకు ఆదాయం రూ.37.61 కోట్లు చూపగా ఖర్చులు రూ.22.47 కోట్లు చూపారు. 2026-27 ఏడాదికి ఆదాయం రూ.45.19 కోట్లు అంచనా వేయగా ఖర్చులు రూ.30లక్షలుగా అంచనా వేశారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పండగలు సమీపిస్తున్నందున వీధిధీపాలు అన్నీ వెలిగేలా చెయ్యాలన్నారు. దీపాలు లేనిచోట కొత్త దీపాలు వెయ్యాలన్నారు. ప్రతి ప్రాంతంలోను దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు. 17 సచివాలయాల్లో స్ప్రేర్లు ఉన్నాయని దోమల మందులు ఎందుకు కొట్టడం లేదని శానిటరీ అధికారులను ప్రశ్నించారు. ప్రజారోగ్యంపై దృష్టి సారించాలన్నారు. తాగునీటి పైపులు పలు ప్రాంతాల్లో పగిలిపోవడంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఈ అంశంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. మున్సిపల్ డీఈ రవీంద్ర, మేనేజర్ శేఖర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశంలో బడ్జెట్ వివరాలు తెలుపుతున్న అధికారులు

పఠనంతోనే ఉత్తమ ఫలితాలు

విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణయ్య

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: పఠనంతోనే ఉత్తమ ఫలితా లు సాధించ వచ్చుని విశ్రాంత ప్రధానోపాధ్యా యులు కృష్ణయ్య అన్నారు. మండలం లోని గురుకుల వసతి గృ హంలోని పాఠశా లలో యుటిఎఫ్ రూపొందించిన పదవతరగతి స్టడీ మెటీరియల్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయులు కృష్ణయ్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను క్షుణ్ణంగా పరిశీలించి అభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధనకు వీలు వుంటుందన్నారు. యుటిఎఫ్ తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను యుటిఎఫ్ మాజీ మండల అధ్యక్షులు మొగిలయ్య చొరవతో తగ్గువారిపల్లి గ్రామానికి చెందిన బ్యాంకు ఉద్యోగి శివకుమార్ దాతృత్వంతో అందించామన్నారు. వీటిని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోకిల, గంగాభవాని, అనిత శ్రీ, లక్ష్మీకాంత్, నాగేశ్వరయ్య, ధనరాజ్ నాయక్, శ్యామల, అరుణ కుమారి, ప్రసన్న, లక్ష్మణుడు పలువురు విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆర్ఆర్ కాలనీలో గిరిజన వికాసం

ప్రజాశక్తి-చౌడేపల్లి: మండలంలోని దిగువపల్లి పంచాయతీ ఆధార్ కాలనీలో 'గిరిజన వికాసం' నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లీలా మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జెసి ఆదేశాల మేరకు ఈనెల 30వ తేదీ దిగువపల్లి పంచాయతీ ఆధార్ కాలనీలో వైద్య ఆరోగ్య సేవలు నిర్వహించినట్లు వివరించారు. గిరిజనులకు వారి జీవనశైలి, వ్యాధుల పట్ల అవగాహన వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత పరీక్షలు నిర్వహించి పురుషులు, మహిళలకు, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. చిన్న వయసులోనే గర్భధారణ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తామని ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ఐడీలను సృష్టిస్తామన్నారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేస్తారన్నారు. ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య పథకం అమలు, స్కిల్ డెవలప్‌మెంటు శిక్షణకు సర్వే, స్పెషల్ ఆధార్ కార్డు నమోదు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె వివరించారు.

నూతన సంవత్సర వేడుకలు

ప్రశాంతంగా నిర్వహించాలి: సీఐ

ప్రజాశక్తి -బంగారుపాలెం: ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించాలని సిఐ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ రాత్రి నూతన సంవత్సర వేడుకలకు ప్రశాంత వాతా వరణంలో నిర్వహించాలని, అతిగా మద్యం తాగి వాహనాలు నడపడం, జన సంచారం ఉన్న స్థలంలో కేకులు కట్ చేయడం వంటివి నిషేధమని చట్టాన్ని అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని వీడ్కోలు, స్వాగతం ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలన్నారు.

రెడ్డప్పకు నివాళులు

ప్రజాశక్తి-పెద్దపంజాణి:మండలంలోని నడింపల్లి గ్రామానికి చెందిన టి రెడ్డప్ప ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ పీ విజయ భాస్కర్ రెడ్డి, ఎఎంసీ డైరెక్టర్ మాడి శంకరప్ప గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్థానిక నాయకులు దొరస్వామి, వెంకటరెడ్డి, గుర్రప్ప, నరసింహులు నివాళు లర్పించారు.

రెడ్డప్పకు నివాళులర్పిస్తున్న నాయకులు

బిఎస్‌పి మండల కమిటీ ఎంపిక

ప్రజాశక్తి-పెద్దపంజాణి:మండల బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) మండల కమిటీని నియోజకవర్గ ఇన్‌చార్జి జల్లి అమర్ నారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జ్ శివాడి గోవిందు, జిల్లా అధ్యక్షులు పి, సురేంద్ర బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కమిటీని నూతనంగా ఎంపిక చేశారు. మొదటి ఇన్‌ఛార్జిగా జి రమణ, సహ ఇన్‌ఛార్జిగా నాగరాజు, మండల అధ్యక్షులుగా ప్రభాకర్, ఉపాధ్యక్షులు కుమార్, ప్రధాన కార్యదర్శిగా కన్నయ్యను నియమించారు. ఈ కార్యక్రమంలో రేణు, మణి, సుబ్రహ్మణ్యం, రెడ్డప్ప, పాపన్న పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: తహశీల్దారు

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తహశీల్దారు కే నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు తహశీల్దారు కార్యా లయంలో విఆర్‌వోలు, విలేజ్ సర్వేయర్లతో సోమవారం సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు. పి జి ఆర్ఎస్ పిటిషన్లకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పిటిషనర్లకు న్యాయం చేయాలని సకాలంలో పిటిషన్లని క్లోజ్ చేయడంతో పాటు పిటీషనర్‌కి ఎండార్సుమెంటు ఇచ్చి రీ ఓపెన్ కి అవకాశం లేకుండా చేయాలన్నారు. అన్ని సర్టిఫికెట్లు సకాలంలో ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారులు లోకేష్ యాదవ్, స్వరూప రాణి, మండల సర్వేయర్ మార్కొండయ్య, ఆర్ఐ నరసింహులుపాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు: ఏఎంసి చైర్మన్

ప్రజాశక్తి- రామకుప్పం: రైతులు ప్రకృతి వ్యవసాయం అవలంభిం చడం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగు బడులు సాధించవచ్చునని కుప్పం ఏఎంసి చైర్మన్ జిఎం.రాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక శ్రీశక్తి భవనం వద్ద రైతులతో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూరగాయల సాగులో ప్రకృతి అందించిన కషాయాలతో పంటలపై పిచికారి చేసుకొని అధిక దిగుబడి సాధించవచ్చున్నారు. సేంద్రియ వ్యవ సాయంతో పండించిన కూరగాయలు తినడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. ముఖ్యమంత్రి కుప్పం నియోజకవర్గంలో కూరగాయల సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని త్వరలో మినీ ఎయిర్ స్ట్రిప్ నిర్మాణంతో ఇతర దేశాలకు ఎగుమతులతో ఇక్కడి రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సీతాపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునేంద్ర నాయక్, పవన్ కుమార్, క్లస్టర్ కో ఇన్‌ఛార్జి శంకరాచలం, అల్లిశీన, హనుమంతు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్

ప్రజాశక్తి -వికోట : విద్యతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్ తెలిపారు. విద్య ప్రతి పిల్లవాడి ప్రాథమిక హక్కు అని, విద్య ద్వారా వ్యక్తి మాత్రమే కాకుండా సమాజం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇలాంటి నేపథ్యంలో ఎంతో కాలంగా విద్యకు దూరంగా ఉన్న కపట్లబండ యానాది గిరిజన గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలనే ప్రయత్నంలో రోప్స్ సంస్థ చిత్తూరు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మూర్తి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ సుమిత్ కుమార్ వెంటనే కపట్లబండ యానాది కాలనీలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో కాలనీలోని సముదాయ భవనంలో మండల విద్యాశాఖ శాఖ, రోప్స్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ ఎఎం రంగనాథ్ మాట్లాడుతూ గ్రామస్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ పిల్లలను ఉన్నత విద్యా వంతులుగా తీర్చి దిద్దాలన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు డిఆర్ రాంబాబు నాయుడు మాట్లాడుతూ గిరిజనుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి విద్య వల్లే సాధ్యమవు తుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

అర్జీ దారుల సమస్యలు

త్వరగా పరిష్కరించాలి: తహశీల్దారు

అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దారు

ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం : అర్జీదారుల సమస్యలు త్వరిత గతిన పరిష్కరిం చాలని తహ శీల్దారు లోకనాథ పిళ్లై రెవెన్యూ అధికారు లను ఆదేశిం చారు. మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం తహశీల్దారు కార్యాలయంలో సోమ వా రం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా సమస్యలతో కూడిన అర్జీ దారుల సమస్య లు త్వరగా పరిష్కరించాలని తహశీల్దారు రెవెన్యూ సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పొజిషన్ సర్టిఫికెట్కు 3, ముటేషన్‌కు 2, రేషన్ కార్డ్ కు1 , దారి సమస్యలపై2, బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్‌కు5, అడంగల్ , వన్ బి 2, ఆర్టిఐకు మూడు ఆధార్‌కు 1 అర్జీ కలిపి మొత్తం 19 అర్జీలు ప్రజా సమస్యలు అందాయని తెలిపారు. అందులో 4 సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించగా మిగిలినవి దశల వారీగా పరిష్కార మవు తాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్జీ దారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మదర్ థెరీసా విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): ఈ నెల 28వ తేదీ విడుదలైన ఎస్‌వి యూనివర్సిటీ మొదటి, రెండవ సంవత్సరం సెమిస్టర్ ఫలితాల్లో మదర్ థెరిసా కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. బిసిఏలో ఎన్‌బి సుహితశ్రీ (9.13), టి నసీరభాను (9.08), ఆర్ మేఘన (9.03), కె సత్య (8.95) జీఎస్‌జిపిఏ మార్కులు సాధించారు. బికాంలో ఆర్ అక్ష్య(9.40), ఎస్ పావని (8.94), బిబిఎలో ఎస్‌సారా ఫాతిమా (9.19), బిఎం జ్ఞాన ప్రసన్న (8.91) జీఎస్‌జిపిఏ మార్కులు సాధించారు. బీఎస్‌సిలో ఎ నందిని (8.89) జీఎస్‌జిపిఏ సాధించి కళాశాల స్థాయిలో టాపర్స్‌గా నిలిచారని ఆ కళాశాల యాజమాన్యం తెలిపింది. బిసిఏ, బిబిఏ, బికాం, బిఎస్‌సి మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్‌లో 220 డిస్టింక్షన్లు, 128 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మధుసూదనరావు పేర్కొన్నారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థిని విద్యార్థులను, అధ్యాప కులను కరస్పాండెంటు డాక్టరు ఎం రవీంద్రబాబు, చైర్మన్ ఎం సునీల్, అడ్వైజర్ డాక్టరు రాజేంద్రరెడ్డి అభినం దించారు.

రీ సర్వేని సద్వినియోగం చేసుకోవాలి:తహశీల్దారు

రీ సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన భూ ముల రీ సర్వేను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని తహశీల్దారు లోకనాథ్ పిళ్లై పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రీ సర్వే ఫేజ్ 4 కు సంబంధించి నెలవాయి, కొండ్రా జపురం, పద్మాపురం, నరసింహారాజపురం గ్రామాలలో సోమవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ సంబంధిత రెవెన్యూ పరిధిలోని రైతులు రీసర్వేకి సహకరించి సమస్యలు పరిష్కరించుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పీఈఎస్ వేదికగా సంగీత, నృత్య పోటీలు

ప్రజాశక్తి - యాదమరి: శ్రీ కళాతరంగిణి సంస్థ 181వ సంగీత, నృత్య పోటీలు పీఈఎస్ పబ్లిక్ పాఠశాల వేదికగా సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సంగీత, నృత్య పోటీలలో దాదాపు 20 సంగీత, నృత్య అకాడమీల నుండి 200 మందికి పైగా విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. పోటీ లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిం చారు.ఈ కార్యక్రమంలో శ్రీ కళాతరంగిణి వ్యవస్థాపకులు రాజేష్ బాబు , కోఆర్డినేటర్ మస్తాన్ వలి , జూనియర్ కృష్ణ, న్యాయ నిర్ణేతలుగా బాలాజీ, సిద్దయ్య, పీఈఎస్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ వైవి కృష్ణ బాబు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -యాదమరి: యాదమరి మండల పిఆర్‌టియు శాఖ చిత్తూరు జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు జె హిమబిందు ఆధ్వర్యంలో సోమవారం ఎంఈవోలు టి రుక్మిణమ్మ ,హెచ్ఎల్ఎం ప్రసాద్ నూతన సంవత్సరం, వాల్ క్యాలెండర్ , స్టికర్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జెభాస్కర్ రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధానకార్య దర్శులు శివప్రసాద్, సురేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - రొంపిచర్ల: ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చునని జిల్లా పరిశోధన కేంద్రం అగ్రికల్చర్ ఆఫీసర్ వాసు అన్నారు. సోమవారం రొంపిచర్లలో రైతులు పండించే వరి నారుకు ద్రవ జీవామృతం తయారు చేసే విధానం, ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఆఫీసర్ వాసు ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రావణి, ఏ ఈ ఓ ఖాదరవల్లి, మాస్టర్ ట్రైనర్ రమేష్, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు కోమల, రెడ్డెమ్మ ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు అనంతలక్ష్మి, రెడ్డెమ్మ, సుధారాణి, కస్తూరి, సురేష్, ఎన్జీవో వెంకటరమణ, సుధాకర్ రైతులు పాల్గొన్నారు.

విజయవాడ ధర్నాకు పిఎసిఎస్ ఉద్యోగులు

ప్రజాశక్తి -సోమల: రాష్ట్ర వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపుమేరకు సోమల, సదుం మండలాలకు చెందిన పిఎసిఎస్ సీఈవోలు రెడ్డప్ప, రమణ సోమవారం విజయ వాడకు తరలి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి: మాజీ ఎమ్మెల్సీ

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: యువత క్రీడల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్సీ రాణించాలని మాజీ ఎమ్మెల్సీ దొరబాబు అన్నారు. సోమవారం మండలంలోని వజ్రాలపురం వద్ద కేయంటి స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ నుండి 29 వరకు నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో 16 జట్లు పాల్గొనగా అందులో తగ్గువారిపల్లె క్రికెట్ జట్టు మొదటి బహుమతి రూ.15 వేలు, టేకుమంద క్రికెట్ జట్టు ద్వితీయ బహుమతి రూ.7 వేలు, సాధించాయి. మొదటి బహుమతి రూ. 15వేలును వజ్రాల పురం బోయకొండ గంగమ్మ దేవస్థానం ధర్మకర్తలు రాధమ్మ, కృష్ణప్ప కుమారుడు కె గోపి విరాళంగా ఇచ్చారు, ద్వితీయ బహుమతి రూ.ఏడువేలు బొమ్మా యపల్లె పల్లె గౌరీ యూత్ అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి బాస్కెట్ బాల్ అసోసి యేషన్ వైస్ ప్రెసిడెంట్ యన్‌పి జయప్రకాష్, మండలం టిడిపి అధ్యక్షులు యన్‌పి ధరణిప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు, కర్ణాటక రాష్ట్ర ఓబిసి వైస్ ప్రెసిడెంట్ అట్లూరి వేణు గోపాల్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బుసా జనార్ధన్ గౌడ్, బొమ్మా యపల్లె మాజీ సర్పంచ్ కలిజేటి నీరజాక్షులుగౌడ, జి సురేంద్రనాయుడు, చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్, స్టేడియం వ్యవస్థాపకులు కోట పాటి మహా లక్ష్మి, తులసి, పునీత్, నిరంత్ పాల్గొన్నారు.

కప్ స్వీకరిస్తున్న విజేత జట్టు సభ్యులు

మోసంతో భూమి రాసుకున్నారు..

న్యాయం చేయాలని బాధితురాలు ఆవేదన

ప్రజాశక్తి -వెదురుకుప్పం: తన సొంత బాబాయి మోసం చేసి భూమి రాసుకున్నారని తనకు న్యాయం చేయాలని ఓ బాధితురాలు సోమవారం పోలీసులను ఆశ్రయించింది. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ మండలం కలిమి చేను గ్రామానికి చెందిన మునిలక్ష్మికి వారి తల్లిదండ్రులు 85 సెంట్ల భూమిని రాసిచ్చారు. ఆమెకు ఇద్దరు ఆడపిల్లల ఉండటం గమనించిన తన సొంత బాబాయి వావిళ్ల చేను గ్రామానికి చెందిన రమేష్ రెడ్డి మాయ మాటలు చెప్పి దాదాపు 20 లక్షల విలువైన భూమిని రిజిస్టర్ చేయిం చుకున్నాడని వాపోయింది. సమాచారం తెలుసుకున్న బాధితురాలు భర్త మోహన్ రెడ్డి తన భార్య చిన్నాన్న చేసిన మోసంపై గ్రామంలో పంచాయతీ నిర్వహించాడు. పంచా యతీలో పెద్దల నిర్ణయానికి ఏ మాత్రం ఏకీభవించ కపోవడమే కాకుండా తమపై దౌర్జన్యానికి దిగాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మారే పల్లిలో నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నిర్వహించిన పల్లెనిద్రలో తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశానని తెలిపారు. ఈ విషయమై స్పందించిన డాక్టర్ థామస్ బాధితురాలికి న్యాయం చేయాలని స్థానిక ఎమ్మార్వో, కార్వేటినగరం సిఐలను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సోమవారం స్థానిక ఎస్ఐ మోసం చేసిన వారిని స్టేషనుకు పిలిపించి విచారణ చేపట్టారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

యూటిఎఫ్ క్యాలెండరును ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు

ప్రజాశక్తి -కార్వేటినగరం: కార్వేటి నగరం మండలం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్లను స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం నందు ఎంఈఓ విజయ్ కుమార్, ఎంఈఓ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ విజయకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు హక్కులు బాధ్యతలు రెండు కళ్ల వంటివి అని బాధ్యతతో పనిచేసే హక్కుల కోసం పోరాడాలని సూచించారు. ఎంఈఓ 2 మనోజ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యా యులందరూ చక్కగా పనిచేసి మండల, పిల్లల అభివృద్ధికి తోడ్పాడాలని సూచించారు. ఈ సందర్భంగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ వేణుగోపాల్ కొత్తగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు పీతాం బర్ రెడ్డిని, మండల అధ్యక్షు లు సురేష్ బాబుని ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌ను, జిల్లా నాయకులు, మండల నాయకులు చక్రవర్తి, మహేష్, ప్రవీణ్ సుబ్రహ్మణ్యం, భూపతి, గిరి, రాజేంద్ర, వెంకటేష్, రామ్మోహన్, ప్రవీణ్, మహిళా నాయకులైన రూప, జ్యోతి, ద్రాక్షాయని, లీలాకుమారి, శిరీష పలువురు నూతన డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం ఎంఈఓ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు: మాజీ మంత్రి

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి -పుంగనూరు: ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం చేస్తే అధికారులకు మా కార్యకర్తలే సమాధానం చెబుతారని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి హెచ్చరించారు. స్థానిక మున్సిపల్ కార్యా లయంలో చైర్మన్ అలిమ్ బాషా అధ్యక్షతన సోమవారం ప్రజా ఫిర్యాదులు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల సేకరణ కార్యక్రమాన్ని అధికారులు ఆన వాయితీగా చేపడుతున్నారు. అందులో భాగంగానే పుంగనూరు మున్సిపల్ కేంద్రంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇకపై ప్రతి సోమవారం ఒక్కొక్క మండలంలో ప్రజా ఫిర్యాదుల సేకరణ కార్యక్రమంలో పాల్గొంటా నన్నారు. వచ్చిన ఫిర్యాదులను సేకరించి అధికారులకు పంపిస్తామని వాటిని వారు సమగ్రంగా పరిశీలించి పరిష్క రించాలన్నారు. అలా కాకుండా వరిష్కారంలో అలసత్వం చూపిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు. కార్యాలయాలలో దబేదారులు ఉంటారని వాళ్ల దగ్గర డబ్బులు ఇచ్చేస్తే పనులు చేస్తారని అలానే అధికారులు ప్రవర్తిస్తే వారిపై తమ కార్యకర్తలే సమాధానం చెబుతారన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా సమస్యలు పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, తహశీల్దార్ రాము, సమంత శాఖ అధికారులు, వైసిపి నాయకులు అనిషారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, వెంకటరెడ్డి యాదవ్, కొండవీటి నాగభూషణం, పక ృద్దీన్ షరీఫ్, వైస్ చైర్మన్ నాగేంద్ర, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

'100 రోజుల సంసిద్ధత' తనిఖీ

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలం మంగళంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 100 రోజుల సంసిద్ధత కార్యక్రమాన్ని ఎంఈఓ సి సిద్ధరామయ్య సోమవారం పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన రౌండ్- 1, రౌండ్- 2 పరీక్షల జవాబు పత్రాలను పరిశీలించి విద్యార్థులతో సమీక్ష నిర్వహించారు. పదవ తరగతిలో ఇప్పటి వరకు పాఠశాలకు గైర్హాజరు కాకుండా హాజరైన విద్యార్థులను అభినందించి, రాబోవు పబ్లిక్ పరీక్షలలో నూటికి నూరు శాతం ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకు రావా లన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి ఫజు రుల్లా, ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొ న్నారు.

ఐకమత్యంతో పని చేయండి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -చిత్తూరు (యాదమరి): రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో యాదమరి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఐకమత్యంతో పనిచేయాలని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే మురళీమోహన్, యాదమరి మండల టిడిపి నాయకులకు సూచించారు. చిత్తూరులోని ఎమ్మెల్యే నివాసంలో యాదమరి టిడిపి నాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఇద్దరు పార్ల మెంట్ అధికార ప్రతినిధిగా ఎన్నికైన హేమగిరి చిట్టి, పార్లమెంట్ కార్యదర్శిగా ఎన్నికైన ధరణి ప్రకాష్ ఎమ్మెల్యేను పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ఐకమత్యంతో టిడిపి అభ్యర్థుల విజయం కోసం అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. చిత్తూరు పార్లమెంటు అధికార ప్రతినిధి టి హేమ గిరి (చిట్టి), మాట్లాడుతూ ముఖ్య మంత్రికి, మంత్రి లోకేష్, ఎంఎల్ఏ మురళీ మోహ న్‌కు కృతజ్ఞ తలు తెలియజేస్తూ పార్టీ ఏ బాధ్యత లు అప్పగించిన దాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు. చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి కె ధరణిప్రకాష్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళతానన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మురార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ రబీ, జనసేన అధ్యక్షులు కుమార్ , టిడిపి నాయ కులు, రాజమాణిక్యం, వినాయక గౌండర్, బజ లింగం, పట్టాభి, కృష్ణమూర్తి నాయుడు, మాధవ, లక్ష్మీపతి నాయు డు, హేమయ్య నాయుడు, ఎత్తురాజులు, రవి, తులసి రామ్ చౌదరి, త్యాగరాజుల నాయుడు,రవీందర్ రాజు, మనోజ్ కుమార్, శివాజీ రుద్రయ్య, పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: క్రిస్మస్, నూతన సంవత్సరంను పురస్కరించుకుని చిత్తూరు నగరం చెన్నమ్మగుడిపల్లెలోని ప్యూర్ గాస్పల్ చర్చిలో పాస్టర్ రమేష్ ప్రసాద్ పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథి విజయానంద రెడ్డి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. పాస్టర్ రమేష్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో చర్చి నిర్మించి గత 20 సంవ త్సరాలుగా పేద మహిళ లకు చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే ముందస్తు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముందస్తు జన్మదిన వేడుకలు పాండిచ్చేరిలో జిజెఎం సెల్వ ఆధ్వర్యంలో ఓసియన్ స్ప్రే రిసార్టులో రెండు రోజుల క్రితం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పాండిచ్చేరిలోని స్థానిక పార్టీల నాయకులు, పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేని పూల కిరీటాలు, గజమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే పూజలు

తమిళనాడులోని ప్రసిద్ధ తిరువక్కార్తై శివాలయంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకి ఆలయ అధికారులు, వేద పండితులు సాదరంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కాజూరు బాలాజీ, జి.సురేష్, ఎన్ఆర్ఐ రవి పాల్గొన్నారు.

డీఈవోకు సన్మానం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : ఇటీవల డీఈవోగా రాజేంద్రప్రసాద్ బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి, పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని ఎస్‌టియు నాయకులకు సూచించారు.

హెల్త్ క్యాంప్‌ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -కార్వేటినగరం : కార్వేటినగరం మండలం కేపీ అగ్రహారం జాండ్లపేట ఎస్టి కాలనీలో మంగళవారం ఉదయం 9 గంటలకు వైద్య సిబ్బంది నిర్వహించే వైద్య శిబిరానికి ఎస్టీలందరూ హాజరై వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రమౌళి, తహశీల్దారు కే నాగరాజు పేర్కొన్నారు. ప్రభుత్వం ఎస్టీ కుటుంబాల అభ్యున్నతి కోసం జాండ్లపేటలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తోందని ఇందులో మహిళలకు, పిల్లలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యానికి మెరుగైన వైద్యం అందిస్తారని తెలిపారు. ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పాలసముద్రం: మండలంలోని సన్నగుంట ఎస్టి కాలనీలో మంగళవారం ఉదయం 10 గంటలకు వైద్య సిబ్బంది నిర్వహించే వైద్య శిబిరానికి ఎస్టీ, ప్రజలందరూ హాజరై వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఎంపీడీఓ సతీష్ కుమార్ తెలిపారు. ఈ వైద్యాశిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా వుండాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జనవాణి': జనసేన

ప్రజాశక్తి -పుంగనూరు: ప్రజా సమస్యలు పరిష్కా రమే దిశగా జనవాణి కార్యక్రమాన్ని జనసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని పట్టణ అధ్యక్షుడు గాజుల నరేష్ రాయల్ అన్నారు. స్థానిక జనసేన కార్యా లయంలో సోమ వారం 'జనవాణి'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నుండి పలు సమస్యలు జనవాణి దృష్టికి వచ్చాయని తెలిపారు. వచ్చిన సమస్యలన్నింటినీ సంబంధిత అధికారులకు అందజేసి వెంటనే పరిష్కరించాలని కోరామని చెప్పారు. పుంగనూరు నియోజకవర్గ కేంద్రంలో ఇన్‌ఛార్జ్ చిన్న రాయల్ ఆదేశాలు మేరకు కార్యక్రమం నిర్వహించి ప్రజాసమస్యలు పరిష్కరించారు. ఈ సందర్భంగా పుంగమ్మ చెరువు కట్టదగ్గర ఉన్న శనీశ్వరుని గుడి దగ్గర గుంతలెక్కువ వున్నాయని తమ దృష్టికి వచ్చిందని ఆర్ అండ్ బి అధికారి డిఈ వెంకటేశ్వర్లుకు సమస్యను వివరించారు. వెంటనే ఆయన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సదుం మండలం జోగి వారిపల్లి పంచాయతీ నాయనవాణిపల్లి నుండి దామలచెరువు అడవిలో రోడ్డు మార్గం కల్పించాలని డిఎఫ్ఓ తెలిపామన్నారు. నెక్కొంది పంచాయతీ, ఇటికనెల్లూరు గ్రామంలో గతంలో నిర్మించి డ్రైనేజి సమస్యగా మారిందని చిన్న పిల్లలు ఆడుకుంటూ పడిపోతున్నారన్నారు. డ్రైనేజి లో వాటర్ సరిగా ప్రవహించడం లేదని ఎంపీడీవో అప్పోజి దృష్టికి తీసుకెల్లి పరిష్కరించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన స్టేట్ మొదలియార్ డైరెక్టర్ మణికంఠ, పట్టణ ఉపాధ్యక్షులు నంద్, నాయకులు రవి, భార్గవ్, శీనా, గణపతి పాల్గొన్నారు.

సమస్యల అర్జీలు స్వీకరిస్తున్న జనసేన నాయకులు

3న మండల సమావేశం

ప్రజాశక్తి-చౌడేపల్లి: జనవరి 3న చౌడేపల్లి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లీలా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు తప్పక హాజరుకావాలని ఆమె కోరారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం కడప నత్తం గ్రామంలో వెలసిన అలివేలు మంగమ్మ పద్మావతమ్మ సమేత నల్లగుండ్రాయి స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినోత్సవాలను ఈ నెల 30వ తేదీ నుండి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -సోమల: మండలంలోని ఇరికిపెంట పంచాయతీ గువ్వల గుట్ట ఎస్టీ కాలనీలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అక్కడే చికిత్స అందించడంతో పాటు మందులు, మాత్రలు పంపిణీ చేస్తా మన్నారు. ముఖ్యంగా వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగిస్తామని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. కాగా సోమవారం సర్పంచ్ రెడ్డప్ప, సిహెచ్ఓ అమర్నాథ్, ఆశా కార్యకర్తలు గుణవతి శ్రీలక్ష్మి, నాగ రత్న, పారిశుధ్య కార్మికులు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు.

చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధిగా హేమగిరి



ప్రజాశక్తి- యాదమరి: మండలానికి చెందిన హేమగిరిని టిడిపి అధిష్టానం చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధిగా ఎంపిక చేసింది. యాదమరి మండల టిడిపి సీనియర్ నాయకులు హిమగిరి గతంలో టిడిపి మండల అధ్యక్షులుగా, దసరాపల్లి పంచాయతీ సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేశారు. ఇటీవల ప్రకటించిన టిడిపి పదవుల్లో జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధిగా హేమగిరికి అధిష్టానం అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకముంచి అధికార ప్రతినిధిగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రికి, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే మురళీమోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రీ సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మండలం చెక్కు నత్తం పంచాయతీ అడవి ములకలపల్లి గ్రామంలో రీ సర్వే పై రైతులకు రెవెన్యూ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గతంలో సర్వే సందర్భంగా ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే వాటిని రీ సర్వేలో రైతుల సమక్షంలో సరిచేయడం జరుగుతుందని, రీ సర్వేకు రైతులు సహకరించాలని తహశీల్దార్ చిట్టిబాబు కోరారు. కార్పొరేషన్ డైరెక్టర్ మణి, మండల యువత అధ్యక్షులు కనకరాజు, నాయకులు తిమ్మప్ప పాల్గొన్నారు.

నేడు గిరిజన వికాసం ప్రత్యేక వైద్య శిబిరం: ఎంపిడివో

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని తిమ్మయ్యగారి పల్లి(ఎస్‌టికాలనీ) లో గిరిజన వికాసంలో భాగంగా ప్రత్యేక వైద్య, సేవా శిబిరాన్ని ఈ నెల 30వ తేదీ (మంగళవారం) ఉదయం9 గంటల నుంచి నిర్వహిం చనున్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఒక ప్రకట నలో తెలిపింది. ఈ సందర్భంగా గ్రామీణ గిరిజనులకు ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యంగా ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్య, ఆరోగ్య సేవలతో పాటు అంటువ్యాధులు, జీవనశైలి వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు, రక్త పరీక్షలు, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించనున్నారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఎబిహెచ్ఎ) కార్డుల సృష్టి, 'డాక్టర్ ఎన్టీఆర్ భరోసా' కింద మంచానికే పరిమితమైన రోగుల వివరాల సేకరణ చేపట్ట నున్నారు. ఆరోగ్యశ్రీ పథకం, ఆరోగ్యశ్రీ కార్డుల మంజూరు, స్కిల్ డెవలప మెంట్ శిక్షణ, ప్రత్యేక ఆధార్ క్యాం పెయిన్, పౌర హక్కుల దినోత్సవం నిర్వహిం చనున్నారు. ఉదయం 11 గంటల అంట రానితనం నిర్మూ లన, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగా హన సదస్సు నిర్వహించనున్నారు. ఎస్‌హెచ్‌జి, ఎఎన్ఎం, ఐసిడిఎస్ బృందాలు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేతివృత్తులు, ఉపాధి అవకాశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. అర్హులైన వారికి కొత్త ఆధార్ కార్డులు, సవరణలు, జాబ్ కార్డులు, పెన్షన్లు, ఓటర్ కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు వంటి సేవలు అందించ నున్నారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతగా పరిగణించి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా హాజరై శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎంపిడివో కోరారు.

రైతులకు విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ప్రకృతి వ్యవసాయంతో కిచెక్ గార్డెన్‌లో కూరగాయలు పండించే వారికి సోమవారం విత్తనాలు పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయంతో కిచెన్ గార్డెన్లో ఆకుకూరలు, కూరగాయలు సాగు చేయడం వల్ల రసాయనం లేని కూరగాయలను తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటా రని చిత్తూరు వనరుల కేంద్రం అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసన్న అన్నారు. సోమవారం మండలంలోని కటిక పల్లి గ్రామంలో మండల వ్యవ సాయ అధికారి కుసుమ ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రసన్న రైతులకు విత్నాలు అందించారు. 30 మంది రైతులకు శిక్షణ సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో కటిక పల్లి సెక్టార్ విహెచ్ఎ సంధ్య, రైతులు గుణశేఖర్ నాయుడు ,కేఎం రవి కొత్తపల్లి శేఖర్, బాబు నాయుడు, శంకర్, గోపి, త్యాగరాజు నాయుడు, బాబు నాయుడు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో న్యూ ఇయర్ వేడుకలు నిషేధం: సీఐ

ప్రజాశక్తి -కార్వేటినగరం, వెదురు కుప్పం నూతన సంవత్సర వేడుకలను యువత ప్రశాంత వాతా వరణంలో నిర్వ హించుకోవాలని కార్వేటిన గరం సీఐ హనుమంతప్ప హెచ్చ రించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ కార్వేటి నగరం సర్కిల్ పరిధిలోని పాల సముద్రం, శ్రీరంగరాజపురం, వెదురు కుప్పం, కార్వేటినగరం మండలాల్లోని యువకులు నూతన సంవత్సర వేడుకలను వారి కుటుంబ సభ్యులతో కలిసి ఇళ్లల్లోనే కేక్ కట్ చేసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి బాణ సంచా కాల్చి ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవ హరిం చకూడ దన్నా రు. మద్యం తాగి వాహ నాలు నడిపితే చర్యలు తప్ప వని హెచ్చ రించారు. గ్రామాల్లో పేకాట, కోడి పందేలు నిర్వహిస్తే తమకు తెలపాలన్నారు. నాటు సారా తయారు చేసినా అమ్మినా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు నాలుగు మండలాల ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.


కార్వేటినగరం సీఐ హనుమంతప్ప

నిబంధనలు పాటించాలి

పాలసముద్రం: నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు తప్పక పాటించాలని ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకల్లో యువత బహిరంగ ప్రదేశాల్లో కేక్ కట్ చేసి, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి అర్ధరాత్రి పార్టీలు ఏర్పాటు చేసి డీజేలు ఏర్పా టుచేసినా ప్రజలకు ఎటు వంటి ఇబ్బం ది కలిగిం చినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసు కుంటా మని హెచ్చ రించారు.